
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
సోమవారం | 18 | మే | 2026 ◆ పేజీలు : 4


## విద్యార్థుల జీవితాల్లో వెలుగు నింపిన జేవియర్ డిగ్రీ కళాశాల.... డాక్టర్ మట్టా



**సత్తుపల్లి మే17(ప్రజా జ్యోతి)** పట్టణంలోని జేవియర్ డిగ్రీ కళాశాల నందు విద్యా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యా వారోత్స వాలను ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ గోపి ఆయనను సాదరంగా ఆహ్వానించి, విద్యా వారోత్సవాల సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం కళాశాల బ్రోచర్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జేవియర్ డిగ్రీ కళాశాల

మిగతా 2 లో...

## అలంకారప్రాయంగా...

2 లో..

# నిఘా నేత్రాలు



నేరాలను అరికట్టడానికి ఏర్పాటుచేసిన నిఘా నేత్రాలు నిర్వహణ లోపంతో కొన్ని చోట్ల అలంకారప్రాయంగా మిగిలిపోయాయి. మండల కేంద్రంలో చాలా ప్రాంతాల్లో సీసీ కెమెరాలు చెడిపోయిన తర్వాత వాటిని పట్టించుకోవడం లేదు. అకాల వర్షాలకు సాంకేతిక లోపాలు వస్తున్న వాటిని బాగు చేయడం లేదు. నేరాలు, దొంగతనాలు జరిగినప్పుడు దోషులను పట్టుకోవడానికి ఈ నిఘా నేత్రాలు ఎంతో అవసరం పడతాయి. అయితే అవి పని చేయకపోవడం వల్ల దోషులను పట్టుకోవడంలో పోలీసుల దర్యాప్తుకు తీవ్ర ఆటంకం కలుగుతుంది.

- దోషులని పట్టుకోవడంలో సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగం
- గ్రామంలో దిష్టిబొమ్మలా పనిచేయని సీసీ కెమెరాలు
- పనిచేయని నిఘా నేత్రాలతో దోషులని పట్టుకోవడంలో పోలీసుల దర్యాప్తుకు తీవ్ర ఆటంకం
- గ్రామంలో నిర్లక్ష్యంగా కనిపిస్తున్న సీసీ కెమెరాలు
- అధికారులు దృష్టి సారించి సీసీ కెమెరాలను పనిచేసే విధంగా చూడాలి
- కోరుతున్న గ్రామ ప్రజలు

● బోనకల్, ప్రజాజ్యోతి

## రైతుల పట్ల వివక్ష చూపుతున్న రాష్ట్ర ప్రభుత్వం

- రైతులు రోడ్లపైకి వస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసిన సండ్ర



**కల్లూరు, మే 17: ప్రజా జ్యోతి** ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని అమ్ముకునే రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వివక్ష చూపుతూ ఇబ్బందులు గురి చేస్తుందని మాజీ ఎమ్మెల్యే సండ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రాగానే కాటాలు వేసి మిల్లర్లకు పంపించి డబ్బులు వెంటనే రైతు ఖాతాలో జమ చేసిన ఘనత కేసీఆర్ దేనని అన్నారు. కానీ నేడు ఆ పరిస్థితి భిన్నంగా ఉంది అని లారీలు కొరత, హమాలీలు కొరత, గన్ని సంచులు కొరత, మిల్లర్లు ఇబ్బందులు

మిగతా 2 లో...

## ఎంసెట్‌లో ప్రతిభ చాటిన పల్లి కావేరి

**తిరుమలాయపాలెం, 17 మే, ప్రజాజ్యోతి** ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం దమ్మాయిగూడెం గ్రామానికి చెందిన పల్లి సురేష్ వసంత ల కుమార్తె పల్లి కావేరి ఎంసెట్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచింది. తాజాగా విడుదలైన ఎంసెట్ ఫలితాల్లో ఆమె 1547 ర్యాంకు సాధించి కుటుంబ సభ్యులతో పాటు గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. కుమార్తె సాధించిన విజయంపై తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, మండలంలోని బంధువులు మరియు స్నేహితులు, పల్లి కావేరిని అభినందిస్తూ ఆమె భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.మండల స్థాయిలోనే కాకుండా జిల్లా వ్యాప్తంగా కావేరి ప్రతిభపై ప్రశంసల జల్లు కురుస్తోంది. ఉన్నత ఆశయంతో ముందడుగు వేస్తే విజయం ఖాయమని నిరూపించిన పల్లి కావేరి, రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు సాధించాలని కోరుకున్నారు,





# అలంకారప్రాయంగా... నిఘా నేత్రాలు

**నేరాలను అరికట్టడానికి ఏర్పాటుచేసిన నిఘా నేత్రాలు నిర్వహణ లోపంతో కొన్ని చోట్ల అలంకారప్రాయంగా మిగిలిపోయాయి. మండల కేంద్రంలో చాలా ప్రాంతాల్లో సీసీ కెమెరాలు చెడిపోయిన తర్వాత వాటిని పట్టించుకోవడం లేదు. అకాల వర్షాలకు సాంకేతిక లోపాలు వస్తున్న వాటిని బాగు చేయడం లేదు. నేరాలు, దొంగతనాలు జరిగినప్పుడు దోషులను పట్టుకోవడానికి ఈ నిఘా నేత్రాలు ఎంతో అవసరం పడతాయి. అయితే అవి పని చేయకపోవడం వల్ల దోషులను పట్టుకోవడంలో పోలీసుల దర్యాప్తుకు తీవ్ర ఆటంకం కలుగుతుంది.**

- దోషులని పట్టుకోవడంలో సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగం
- గ్రామంలో దిష్టిబొమ్మలా పనిచేయని సీసీ కెమెరాలు
- పనిచేయని నిఘా నేత్రాలతో దోషులని పట్టుకోవడంలో పోలీసుల దర్యాప్తుకు తీవ్ర ఆటంకం
- గ్రామంలో నిర్లక్ష్యంగా కనిపిస్తున్న సీసీ కెమెరాలు
- అధికారులు దృష్టి సారించి సీసీ కెమెరాలను పనిచేసే విధంగా చూడాలి
- కోరుతున్న గ్రామ ప్రజలు

**● బోనకల్, ప్రజాజ్యోతి**

కొత్త కెమెరాలను ఏర్పాటు చేయకపోగా, చెడిపోయిన వాటిని రిపేర్ చేయడానికి తగిన నిధులు లేకపోవడం ప్రధాన కారణం. నిఘా వ్యవస్థ పటిష్టంగా ఉండాలంటే సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి. పాడైన కెమెరాలను మరమ్మత్తులు చేయించి, లేదా కొత్త కెమెరాలను ఏర్పాటు చేయడం వంటివి చేపట్టాలి. పనిచేయకుండా పాడైపోయిన సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో దిష్టిబొమ్మలాగా కనిపిస్తున్నాయి. బోనకల్ మండల కేంద్రంలో పలుచోట్ల ప్రధాన చౌరస్తాల్లో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలు పాడైపోవడంతో గ్రామంలో నేరాలు దొంగతనాలు జరిగిన దోషులను పట్టుకోవడానికి ఈ పాడైపోయిన నిఘా నేత్రాలు ఎందుకు పనికిరాకుండా పోయాయి. నేరాల నియంత్రణకు ప్రజల భాగస్వామ్యంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల నిర్వహణను గాలికి వదిలేయడంతో అవి అలంకారప్రాయంగా మిగిలిపోయాయి. మండల కేంద్రంలో కొంతమంది వ్యాపారస్తులు సహకారంతో నాలుగు సంవత్సరాల క్రితం గ్రామంలోని ప్రధాన సెంటర్లలో పోలీస్ అధికారులు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. కానీ ఇప్పుడు అవి పనిచేయటం లేదు. అసలే మండలంలో దొంగల బెడద విపరీతంగా ఉన్నట్లు తెలుస్తుంది.? ఒక్క సీసీ కెమెరా 1000 కళ్ళతో సమానమని మనకు తెలిసిందే. నేరాలను అదుపు చేయడానికి ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనిచేయక నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. దీంతో ఏదైనా ప్రమాదాలు, నేరాలు జరిగిన ఉపయోగం లేకుండా పోతుంది. మండల కేంద్రంలో గతంలో ప్రధాన సెంటర్లలో అనేక చోట్ల ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పాడైపోవడం పనిచేయకుండా ఉండటం పట్ల అధికారులు నేటికీ కూడా దృష్టి సారించకపోవడం బాధాకరమని స్థానికులు అంటున్నారు. నిజానికి నేరాలను అరికట్టడానికి పోలీస్ వ్యవస్థకు ఈ సీసీ కెమెరాలు ఎంతో దోహదపడతాయి. ఏదైనా నేరాలు, అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా ముందుగా అప్రమతమై పనిచేయకుండా ఉన్న సీసీ కెమెరాలు అన్నింటిని వెంటనే అధికారులు దృష్టిసారించి పాడైపోయిన సీసీ కెమెరాలను పనిచేసే విధంగా అమర్చాలని స్థానికులు కోరుతున్నారు.

## రైతుల పట్ల వివక్ష చూపుతున్న రాష్ట్ర ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి...)

క్వింటావడ్లకు 12 కేజీల కొత అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు అన్ని విధాల బాధలకు ఇబ్బంది పడుతూ వరి పొలాల్లో ఉండాల్సిన రైతులు రోడ్ల పైకి వస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు, అయినా ఈ ప్రభుత్వానికి రైతుల బాధలు అర్థం కావడం లేదన్నారు ప్రతిపక్షంలో ఉన్న తను పార్టీ నాయకులతో కలిసి ఇప్పటికే తల్లాడ, కల్లూరు, పెనుబల్లి మండల కేంద్రాల్లో రైతుల తో ధర్నా చేయడం జరిగిందని, పార్టి నాయకులు అధికారులను కలవడం ధర్నాలు, దీక్షలు చేపట్టారు కానీ కనీసం ప్రభుత్వంలో ఉన్నవారు పట్టించుకోవడంలేదని ఆరోపించారు ఇప్పటికే 70 శాతం వడ్లు ప్రైవేటు వ్యాపారస్తులకు, అమ్ముకున్నారని కళ్ళల్లో ఉన్న 30% వడ్లు కొనే దిక్కు కూడా లేదని అన్నారు రైతు పరిస్థితి దయానీయనంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై స్పందించి మాట్లాడిన వారిపై ఈ రాష్ట్ర ప్రభుత్వం కేసులు పెట్టడం తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని ఆరోపించారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పిటిసిలు కట్ట అజయ్ కుమార్, చెక్కిలాల మోహన్ రావు, లక్కినేని రఘు, సీనియర్ నాయకులు, కోటగిరి సుధాకర్ బాబు రెడ్డెం వీర మోహన్ రెడ్డి, బోబోలు లక్ష్మణరావు, దుగ్గిదేవర. వెంకట్ లాల్, పెడకంటి. రామకృష్ణ, కొరకొప్పు.ప్రసాద్, మేకల కృష్ణ, మందడపు.అశోక్ కుమార్ పసుమర్తి. వెంకటేశ్వరరావు, ఇస్మాయిల్, నర్వనేని అంజయ్య, షరాబ్ వెంకటేశ్వరావు, లగడపాటి శ్రీనివాసరావు, బెల్లంకొండ చలపతిరావు, గోదా చెన్నారావు, రాజ్ కుమార్, గుగులోత్ శ్రీనివాసరావు, ఉబ్బన వెంకటరత్నం, రాచమల్ల నాగేశ్వరావు మేకల కృష్ణ, సిహెచ్ కిరణ్, ఇంతియాజ్, మరకల చంటి, ఇర్ఫాన్ సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల జీవితాలలో వెలుగు నింపిన జేవియర్ డిగ్రీ కళాశాల

(మొదటి పేజీ తరువాయి...)

అందరి జీవితాల్లో స్థిరపరిచిందని, ఎందరి జీవితాల్లో మెరుగుపరిచిందని ఈ కళాశాలలో చదివిన విద్యార్థిని,విద్యార్థులు దేశ, విదేశాల్లో స్థిరపడ్డారని, అందరికీ కేంద్ర బిందువుగా కళాశాల ఉందని, కొత్త కొత్త కోర్సులతో ఉత్తమ పాఠాలు బోధిస్తూ, ఫలితాల్లో ఉన్నత స్థితిలో తీసుకొస్తున్న కళాశాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రెహనా కమల్, వైస్ చైర్పర్సన్ బొంతు సుమలత,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, గాదె చెన్నారావు, పట్టణ కార్యకర్తలు,కళాశాల సిబ్బంది ఉన్నారు.



## కీర దోస జ్యూస్ తాగడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు



**1. శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుతుంది డీహైడ్రేషన్ నివారిస్తుంది:** కీర దోసలో అధిక నీటి శాతం ఉండడం వల్ల, ముఖ్యంగా వేసవి కాలంలో శరీరం డీహైడ్రేట్ అవ్వకుండా కాపాడుతుంది.

**శరీర చలువ:** వేసవి ఎండల్లో శరీరానికి తక్షణ చలువను అందించి, అలసటను తగ్గిస్తుంది.

**2. బరువు తగ్గడానికి సహాయపడుతుంది (Weight Loss)**

**తక్కువ క్యాలరీలు:** కీర దోస రసంలో క్యాలరీలు మరియు కొవ్వు చాలా తక్కువగా ఉంటాయి.

**మెటబాలిజం మెరుగుపడుతుంది:** శరీరంలోని విషతుల్యాలను (Toxins) బయటకు పంపి, చెడు కొవ్వును కరిగించి బరువును అదుపులో ఉంచుతుంది.

**3. జీర్ణక్రియ మెరుగుపడుతుంది (Digestion)**

**మలబద్ధకం నివారణ:** ఇందులోని సహజ పీచుపదార్థం (Fiber) మరియు నీరు పేగు కదలికలను క్రమబద్ధం చేసి మలబద్ధకాన్ని నివారిస్తాయి.

**కడుపులో అల్సర్లు తగ్గుతాయి:** కీర దోస జ్యూస్ క్రమంగా తాగడం వల్ల కడుపులో మంట, పుండ్లు (Ulcers) రాకుండా నిరోధించవచ్చు.

**4. చర్మ ఆరోగ్యానికి మేలు చేస్తుంది (Skin Health)**

**కాంతివంతమైన చర్మం:** విటమిన్ సి మరియు సిలికా ఉండడం వల్ల ఇది కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచి, చర్మాన్ని మెరిసేలా చేస్తుంది.

**వృద్ధాప్య ఛాయలు దూరం:** చర్మంపై ముడతలు, మచ్చలు తగ్గించి ముఖాన్ని కాంతివంతంగా ఉంచుతుంది

# తెలంగాణ ప్రజలు మార్పును కోరుకుంటున్నారు

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక పాలన చేస్తున్నారు
- టిఆర్ఎస్ వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ గౌరవరపు జగదీష్



**వైరా మే 17 ప్రజా జ్యోతి** తెలంగాణ సమాజం మార్పును కోరుకుంటున్నారని తెలంగాణ రక్షణ సేన టిఆర్ఎస్ వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ గౌరవరపు జగదీష్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోటీబడి ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నారని మండిపడ్డారు. మోడీ ప్రభుత్వం 5 రాష్ట్రాల్లో ఎన్నికల పూర్తికాగానే పెట్రోల్ డీజిల్ రేట్లు పెంచి సామాన్య ప్రజల మీద భారం మోపారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన ఉత్పత్తులను కొనుగోలు చేయకుండా అలసత్వం వహిస్తుందని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 420 వాగ్దానాలను విస్మరించి ప్రజలను మోసం చేసిందన్నారు. పరిపాలనలోకొచ్చి రెండున్నర ఏళ్లు గడిచినా, మహిళలకు 2500 ఇవ్వలేదని, నిరుద్యోగులకు 3000 భృతి, ఇవ్వకుండా మోసం చేసిందన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు పెన్షన్లు ఇస్తామని, అనేక నోటికొచ్చిన వాగ్దానాలను కాంగ్రెస్ చేసిందన్నారు అధికారంలోకి వచ్చిన తర్వాత, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికి వదిలిపెట్టిందని పేర్కొన్నారు. రాబోవు ఎన్నికల్లో కవితమ్మ నాయకత్వంలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ ప్రజలు సుభిక్షమైన పాలన చూస్తారని అన్నారు. మార్పుని కోరుకున్న తమిళనాడులో సినీ హీరో విజయ్ పార్టీ పెట్టిన రెండు ఏళ్లలోనే అధికారంలోకి వచ్చిందన్నారు. తెలంగాణలో ప్రజలు మార్పును కోరుకుంటున్నారు కవితమ్మ పంచజన్య పాలన రాబోతుంది, ఉచిత విద్య, ఉచిత వైద్యం, రైతు సంక్షేమం, నిరుద్యోగ ఉపాధి, సామాజిక న్యాయం పంచజన్య పాలసీతో అమ్మ పాలన తెలంగాణ ప్రజలకు అందిస్తారని వైరా ఇన్చార్జి జగదీష్ అన్నారు. పార్టీ అధినేత ఆదేశాల మేరకు ఈనెల 20 నుండి జూన్ 20 వరకు తెలంగాణ రక్షణ సేన టిఆర్ఎస్ జెండా పండుగలు నిర్వహించనున్నట్టు తెలిపారు.

## హామీల అమలుకు పోరాట కార్యాచరణ

- గ్రామస్థాయి నుంచి సంఘ నిర్మాణం
- ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా నీరజ, లతాదేవి





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు ఇచ్చిన హామీల అమలు కోసం పోరాట కార్యాచరణ రూపొందించుకోవడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ అనుబంధం) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బత్తినేని నీరజ, ఏపూరి లతాదేవి లు తెలిపారు. గ్రామస్థాయి నుంచి దశల వారీగా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వారు తెలిపారు.వైరాలో జరిగిన మహిళా సమాఖ్య 22వ మహాసభ నిర్ణయాలు, తీర్మానాలను నూతన కమిటీ ఎన్నిక వివరాలను ఆదివారం ఖమ్మం గిరిప్రసాద్ భవన్లో జరిగిన మీడియా సమావేశంలో వెల్లడించారు. మహాసభకు 20 మండలాలు, ఐదు మున్సిపాలిటీలు, కార్పోరేషన్కు ప్రాతినిథ్యం వహిస్తూ 500 మంది ప్రతినిధులు హాజరైనట్లు నీరజ, లతాదేవి లు తెలిపారు.మహిళలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించడం జరిగిందని సమస్యలకు సంబంధించి 14 తీర్మానాలను ఆమోదించడం జరిగిందని వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా మహిళలకు పలు హామీలు ఇచ్చిందని కేవలం ఉచిత బస్సు మినహా మిగిలిన ఏ హామీని నెరవేర్చలేదని నీరజ,లతాదేవి లు తెలిపారు. తులం బంగారం, మహిళలకు రూ.2,500 ప్రతి నెల ఖాతాల్లో జమ చేయడం, విద్యార్థులకు స్కూటీలు పంపిణీ తదితర పథకాలను వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో ఆందోళన బాట పట్టక తప్పదని వారు హెచ్చరించారు. కేంద్రం గ్యాస్, పెట్రో ధరలను పెంచడంతో పేద, మధ్య తరగతి ప్రజలకు పెనుభారంగా మారిందని పెంచిన ధరలను తక్షణమే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు.నూతన కమిటీ ఎన్నిక మహిళా సమాఖ్య 22వ మహాసభలో 72 మందితో జిల్లా కౌన్సిల్ను, 22 మందితో కార్య నిర్వాహక వర్గాన్ని ఎన్నుకున్నట్లు నీరజ, లతాదేవి లు తెలిపారు. అధ్యక్షురాలిగా బత్తినేని నీరజ, కార్య నిర్వాహక అధ్యక్షురాలిగా సిహెచ్ సీతామహాలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా ఏపూరి లతాదేవి,ఉపాధ్యక్షులుగా నల్లమోతు శైలజ,సుశీల, జమ్ముల లక్ష్మి,పుచ్చకాయల శ్రీదేవి, ఓరుగంటి ప్రమీల, కూచిపూడి ఉమ, ఖాజాబీ, నాగటి తిరుపతమ్మ, మచ్చా పద్మ, కొమ్మినేని సుజాత, కోరం కాటమ్మలు ఎన్నికయ్యారు. ఆర్గనైజింగ్ కార్యదర్శిగా దండి శ్రీజ లోకేష్, కార్యదర్శులుగా మందడపు రాణి, కర్నాటి నళిని, అనంతుల శారద, గునగంటి సరోజిని, మెళ్లచెరువు లలిత, పావులూరి శ్రీలత, యంగల కృష్ణవేణి, ఎస్కె బేగం లు ఎన్నిక కాగా కోశాధికారిగా రంజాన్బీ ఎన్నికైనట్లు తెలిపారు. ఈ మీడియా సమావేశంలోమహిళా సమాఖ్య సీనియర్ నాయకురాలు పోటు కళావతి,నాయకులు సిహెచ్ సీతామహాలక్ష్మి, దండి శ్రీజ లోకేష్,మహిళా సమాఖ్య నిర్మాణ బాధ్యులు దొండపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వేముల నరసయ్యకు పరామర్శ

- బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ లింగాల కమల్ రాజు



**చింతకాని మే17 ప్రజాజ్యోతి ప్రతినిధి :** మండలం కోమట్లగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వేముల నరసయ్య అనారోగ్యంతో ఖమ్మంలోని యలమద్ది హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు.ఈ విషయం తెలుసుకున్న మధిర నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్,మాజీ జెడ్పీ ఛైర్మన్ లింగాల కమల్ రాజు హాస్పిటల్‌కు వెళ్లి ఆయనను పరామర్శించారు.నరసయ్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న కమల్ రాజు ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.అలాగే మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.ఈ కార్యక్రమంలో చింతకాని మండల బిఆర్ఎస్ నాయకులు మంకెన రమేష్, బొడ్డు వెంకట్రామారావు గురుజాల హనుమంతరావువంకాయలపాటి లచ్చయ్య వీరితో పాటు కోమట్లగూడెం గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హాస్పిటల్‌కు చేరుకుని నరసయ్యని పరామర్శించి,ధైర్యం చెప్పారు.

## ఎన్టీఆర్ సేవా సమితి బ్లడ్ డొనేషన్ పాల్గొన్న తిర్లాపురం గ్రామ సర్పంచ్



**చింతకాని మే 17 ప్రజాజ్యోతి :** మండల పరిధిలో తిర్లాపురం గ్రామానికి చెందిన ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపల మడుగు వీరబాబు, రావుట్ల ఉపేందర్ చారి బెల్లంకొండ కళ్యాణ్, ఐతం కిషోర్, చాట్ల అరవింద్, బెల్లంకొండ మహేష్, చాపలమడుగు రేవంత్, పాల్గొని ఖమ్మం జిల్లా ఎన్టీఆర్ సేవా సమితి ఆధ్వర్యంలో ఖమ్మంలోని సి వి ఆ ర్ ఫంక్షన్ హాల్ ఎన్టీఆర్ 43వ పుట్టినరోజు సందర్భంగా రక్తదానం శిబిరం తల సేమియా చిన్నారుల సహాయం కోసం బ్లడ్ డొనేషన్ చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొ న్నందుకు ఖమ్మం జిల్లా జిల్లాఎన్టీఆర్ సమితి అధ్యక్షుడు నున్నా నాగేశ్వరావు తిర్లాపురం జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ కి ప్రత్యేకంగా 'అభినందనలు తెలియజేశారు.

## ఘనంగా మట్టా ఆరోగ్యం జయంతి



**సత్తుపల్లి మే17(ప్రజా జ్యోతి)** మాజీ ఎంపీపీ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళా మండలి అధ్యక్షురాలు డాక్టర్ మట్టా ఆరోగ్యం జయంతి వేడుకలు వారి తనయుడు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ వారి స్వగృహంలో ఆమె జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్ హాజరై ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంతో గొప్ప ప్రఖ్యాతలు,పేరు కాంగ్రెస్ పార్టీలో తిరుగులేని శక్తిగా ఎదిగి, సత్తుపల్లి నియోజకవర్గానికి ఆదర్శ మహిళగా ఉన్నారని, ఆమె సేవలు ఎనలేనివి అని, కాంగ్రెస్ పార్టీకే ఎంతో ఖ్యాతిని తీసుకువచ్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## డ్రైనేజీ పనులను పరిశీలించిన మట్టా, రెహానా కమల్





**సత్తుపల్లి మే17(ప్రజా జ్యోతి)**పట్టణంలోని మున్సిపల్ పరిధిలో గల 21వ వార్డు డ్రైనేజీ పనులను సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ రెహనా కమల్ ఆదివారం డ్రైనేజీ పనులను పరిశీలించారు. పనులలో నాణ్యత ఎలా చేస్తున్నారు, అని క్షుణ్ణంగా పరిశీలించారు. వారు మాట్లాడుతూ పనులు త్వరగా పూర్తి చే యాలని, క్వాలి టీ విషయంలో రాజీ పడకుండా, పట్టణ ప్రజలకు పది కాలాలపాటు పనుల నాణ్యత గుర్తుండాలని, మెరుగైన సౌకర్యాలు ప్రజలకు అందించాలని, పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బొంతు సుమలత, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, గాదె చెన్నారావు,మట్టా చెన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## చుండ్రుపట్లలో కాటమనేని వెంకటేశ్వర్లు సంస్మరణ

- కాంగ్రెస్, టిడిపి నేతలు హాజరు



**కల్లూరు, మే 17 : ప్రజా జ్యోతి** కల్లూరు మండలం చంద్రుపట్ల గ్రామానికి చెందిన కీ:శే కాటంనేని వెంకటేశ్వర్లు దశ దిన కర్మ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ యువ నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ హాజరై కాటంనేని వెంకటేశ్వర్లు చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని డా. యుగంధర్ భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ భాగం నీరజ, కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఉస్మాన్, టీడీపీ నాయకులు జాస్తి శ్రీనివాస్, చంద్రుపట్ల గ్రామ కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఇనిస్టిట్యూషనల్ ఎక్సలెన్స్ బెస్ట్ స్టూడెంట్ ఫెలిసిటేషన్ కార్యక్రమం




**మధిర ప్రజా జ్యోతి** ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాల ఏడవ రోజు కార్యక్రమాలలో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మధిరలో ఇనిస్టిట్యూషనల్ ఎక్సలెన్స్ మరియు బెస్ట్ స్టూడెంట్ ఫెలిసిటేషన్ కార్యక్రమాన్ని కళాశాల వర్చువల్ క్లాస్‌రూమ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. రవీంద్రారెడ్డి అధ్యక్షత వహించారు. కళాశాల పూర్వ విద్యార్థులు, బోనకల్ మండల ఎంఈఓ దామాల పుల్లయ్య సీనియర్ జర్నలిస్ట్ సాగి బాలస్వామి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. ఎం. రవీంద్రారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం మరియు సామాజిక బాధ్యతలను పెంపొందించుకోవాలని సూచించారు. దామాల పుల్లయ్య మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు గ్రామీణ విద్యార్థులకు ఉన్నత భవిష్యత్తుకు బాటలు వేస్తున్నాయని తెలిపారు. సాగి బాలస్వామి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని అన్నారు. కళాశాలలో నిర్వహిస్తున్న ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తున్నాయని అభినందించారు. కార్యక్రమంలో కళాశాల విద్యార్థినిగా ఉంటూనే ఆర్టీసీ డిపోలో ఔట్ సోర్సింగ్ కంప్యూటర్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న దోర్నాల రమ్యను సన్మానించారు. అనంతరం ముఖ్య అతిథులు, అధ్యాపకులను ప్రిన్సిపాల్ ఘనంగా సత్కరించారు. ఈ రోజుతో విద్యా వారోత్సవాలు విజయవంతంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా. ఎస్. ఇందిర, డా. పి. సుజాత, డా. కే. రామకృష్ణ, డా. వి. నాగరాజు, ఎస్. జ్యోతి, ఎం. హారిక, పి. మాధురి, కే. వెంకటేష్, పి. శ్రీనివాస్, షేక్ ఇమ్రాన్, పి. లక్ష్మీనారాయణ, అధ్యాపకేతర సిబ్బంది , విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి

- ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య
- ప్రభుత్వం విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు
- మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య



**బోనకల్, మే 17(ప్రజా జ్యోతి):**99 రోజు ల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక విద్యావారోత్సవాలో చివరి రోజు ఆదివారం మండల పరిధిలోని రావినూతల జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య, రావినూతల సర్పంచ్ భూక్య భద్రునాయక్ , ఉపసర్పంచ్ దొండపాటి సత్యనారాయణ , గ్రామస్తులు హాజరయ్యారు. ముందుగా 10వ తరగతిలో మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలో విజయం సాధించిన టి. భానుప్రకాష్ (560) టి. చంద్రిక (546) ఎం. మధువిక (542) లను ఘనంగా సత్కరించారు. అదేవిధంగా రావినూతల ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానం లో నిలిచిన టి. చంద్రిక(546) ఎస్. రేణుక (520) సిహెచ్. దుర్గాప్రసాద్ (520) వై. భవిత (496)..లను సర్పంచ్, ఉప సర్పంచ్ లు శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య మాట్లాడుతూ... మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు అత్యధిక ఫలితాలు సాధించారని అన్నారు. కావున పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి నాణ్యమైన విద్య ను అందించేందుకు కృషి చేయాలని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఏ పీ సి చైర్మన్ స్వప్న , రావినూతల మాజీ సర్పంచ్ షేక్ వజీర్ , విద్యార్థుల తల్లి తండ్రులు, ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## నాడు డిగ్రీ స్టూడెంట్ గా – నేడు బోనకల్ ఎంఈఓగా

- నాడు డిగ్రీలో యూనివర్సిటీ 8 వ ర్యాంకు
- నేడు బోనకల్ మండల విద్యాశాఖ అధికారిగా
- మధిర డిగ్రీ కళాశాలలో ఎంఈఓ దామాల పుల్లయ్య కు ఘనంగా సన్మానం



**బోనకల్, మే 17(ప్రజా జ్యోతి):** నాడు మధిర డిగ్రీ కళాశాలలో డిగ్రీ స్టూడెంట్ గా – నేడు బోనకల్ మండల విద్యాశాఖ అధికారిగా పనిచేస్తున్న దామాల పుల్లయ్య కు తను చదువుకున్న మధిర డిగ్రీ కళాశాలలో ఆదివారం ఘనంగా సన్మానించారు. విద్య వారోత్సవాల్లో భాగంగా మధిర డిగ్రీ కళాశాలలో 1994లో యూనివర్సిటీ 8 వ ర్యాంక్ సాధించిన బోనకల్ మం డల విద్యాశాఖ అధికారి దామాల పుల్ల య్య కు మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం రవీందర్ రెడ్డి, కళాశాల సిబ్బంది అల్మిని, బాలస్వామి మధిర డిగ్రీ కళాశాలలో ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య మాట్లాడుతూ.. 1994లో డిగ్రీలో యూనివర్సిటీ 8వ ర్యాంకు సాధించినందుకు గుర్తుపెట్టుకుని ప్రత్యేకంగా ఇప్పుడు సన్మానిచ్చినందుకు చాలా ఆనందముగా ఉన్నదని అన్నారు. ఎంఈఓ దామాల పుల్లయ్య వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## అభిమానం అంటే జై కొట్టడం కాదు

- తల సేమియా వ్యాధులతో బాధపడుతున్న చిన్నారులకు సహాయార్థం
- ఎన్టీఆర్ సేవాసమితి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం
- నున్న నాగేశ్వరరావు, రవి కుమార్




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం అభిమానం అంటే కేవలం జై కొట్టడం కాదు, తోటివారి ప్రాణాలు కాపాడడం" అని నిరూపిస్తున్నారు ఎన్టీఆర్ సేవా సమితి ప్రతినిధులు. ఖమ్మం జిల్లాలో నేడు ఒక గొప్ప మానవతా కార్యక్రమం నడుస్తోంది. ఎన్టీఆర్ సేవా సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షులు నున్నా నాగేశ్వర రావు, రవికుమార్, ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మం నగరంలో భారీ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల సహాయార్థం ఈ రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నారు. ప్రత్యేకంగా తెలంగాణ, ఖమ్మంలో 40వ రోజు ఈ సేవా కార్యక్రమం జరుగుతుంది. ఆదివారం ఉదయం 08:30 గంటల నుండి మధ్యాహ్నం 01:30 గంటల వరకు ఈ శిబిరం కొనసాగింది. ఈ రక్తదాన శిబిరానికి వేదికగా ఖమ్మం, గొల్లగూడెం రోడ్, మధురానగర్ రోడ్ నెం.1 ఎదురుగా, మమత మెడికల్ కాలేజీ దగ్గర ఉన్న సివిఆర్ స్క్వేర్ బ్యాంక్వెట్ హాల్' వేదికగా నిలిచింది. రక్తదానం చేయడం వల్ల ప్రాణాలు కాపాడవచ్చని, మన ఆరోగ్యానికి మేలు జరుగుతుందని, శరీరంలో కొత్త రక్తకణాలు ఉత్పత్తి అవుతాయని నిర్వాహకులు తెలియజేశారు. మీ ఒక్క రక్తదానం – చిన్నారి బ్రతుకుకు ఆశ" అంటూ ఎన్టీఆర్ సేవా సమితి ఖమ్మం జిల్లా ప్రెసిడెంట్ ఎన్ఎన్ఆర్ నున్నా నాగేశ్వరరావు ప్రజలకు, యువతకు పిలుపునిచ్చారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొని తల సేమియా బాధితులకు పునర్జన్మ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ సేవా సమితి ఆధ్వర్యంలో వాసన్ ఐ కేర్ ఐ హాస్పిటల్ సిబ్బందితో ఉచిత మెగా కంటి పరీక్షలు నిర్వహించారు. తలసేమియా చిన్నారుల సహాయార్థం రక్తదానం. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు నున్నా నాగేశ్వర రావు, పడిగల రవికుమార్, సభ్యులు, అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు న్యాయం చేయండి

- రామన్నపాలెం సర్పంచ్ వేమిరెడ్డి పరమేశ్వరి

**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండలం పరిధిలో గోసవీడు (రామన్నపాలెం) రెవిన్యూ పరిధిలో పైప్ లైన్ రామన్న పాలెం రైతులు పొలాలకు మీదగా వేయడం వలన రైతులు కొంతమేరకు వారి భూములు కోల్పోతున్నారని రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రామన్నపాలెం గ్రామ సర్పంచ్ వేమిరెడ్డి పరమేశ్వరి శనివారం మండల తాసిల్దార్ సునీత ఎలిజిబెత్ కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పరమేశ్వరి మాట్లాడుతూ రైతులకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా వారికి తగిన న్యాయం చేకూర్చాలని పైప్ లైన్ కారణంగా భూములు నష్టపోతున్న రైతులకు భూమి విలువ ప్రస్తుత ధర 30.00000 గా భావించి తగిన న్యాయం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

